# Avatar Meher Baba Perpetual Charitable Trust

(పోస్ట్ బాక్స్ నెం-31, కింగ్స్ రోడ్ అహమ్మద్‌నగర్ - 414001 మహారాష్ట్ర, ఇండియా)
(బాంబే పబ్లిక్ ట్రస్ట్ ఆక్ట్ 1950 - రిజిస్టర్డ్ నెం - E- 150A )
(ఇంకంటాక్స్ చట్టం 1961 నెం - CH - P - ANGR - 1487 - 75 - 76 సెక్షన్ 12లో రిజిష్టర్ చేయబడినది.)
(ఇంకమ్‌టాక్స్ కమిషనర్ పూనె వారిచే 80 G సర్టిఫికెట్ జారీచేయబడినది.)
(1976 విదేశీ సహాయం చట్టం క్రింద రిజిష్టర్ నెం: 083720042.) (PAN : AAATA 3271B)
(టెలిఫోను నెంబర్లు: అహమ్మద్ నగర్ ఆఫీసు - - 2343666/2324947/2347093/2341821/2324249/2325875)
(మెహెరాబాద్ ఆఫీసు-2548777) (పిలిగ్రిమ్ రిజిస్ట్రేషన్ ఆఫీసు-2548733/2548736) (మెహెర్ పిలిగ్రిమ్ రిట్రీట్ - 2548211 )

శ్రీధర్ కేల్కర్ తేది 1-6-2017
చైర్మన్

ప్రియమైన అవతార్ మెహెర్‌బాబా ప్రేమిక పరివారానికి - జై మెహెర్‌బాబా!

మెహెరాజాద్ ఇప్పుడు మీ అందరి నుండి సహాయం కోరుతోంది.

పింపల్‌గావ్‌లోని మాల్వి ప్రాంతంలో నివసించే కొంతమంది గత రెండు సంవత్సరాలుగా మెహెరాజాద్ ఆస్తిని కబ్జా చేయడమే తమ ధ్యేయమన్నట్టు మూర్ఖత్వంగా ప్రవర్తిస్తున్నారు. ట్రస్ట్ నిర్వాహకులను వేదిస్తున్నారు. వీరు తమ పనిలో సహకరించడానికి కొంతమంది స్థానిక ప్రభుత్వ అధికారులపై ఒత్తిడి తెస్తున్నారు. వారికి అవతార్ మెహెర్‌బాబాపట్ల ఎంత మాత్రము గౌరవం లేదు. ఆయన దివ్యత్వం గురించి ఎంత మాత్రము అవగాహన లేదు.

చర్చించి, కారణాలు చూపించి ఎంతగా నచ్చచెప్పినా వారు వినే స్థితిలో లేరు. మెహెరాజాద్‌ని ముట్టడి చేసి దెబ్బతీయాలనేదే వారి కోరిక. AMBPPC ట్రస్ట్ సభ్యులు, మెహెర్‌జాద్ ఆస్తిని పరిరక్షించేవారు కలిసి యీ అల్లరి మూక కోరిన డిమాండ్లను గురించి ప్రశాంతంగా చర్చించాలని సర్వ ప్రయత్నాలు చేసారు. కానీ ఫలితం లేదు. మెహెరాజాద్ మరియు దాని పరిసరాలు తీవ్రంగా నష్టపోతే తప్ప వారికి తృప్తి కలిగేలా లేదు.

ప్రస్తుతమున్న మెహెరాజాద్‌కు వెళ్ళే రోడ్డును ట్రక్కులు, ట్రాక్టర్లు, కార్లు వెళ్ళే రహదారిగా (Public Road) మార్చాలని వారి ప్రధాన డిమాండ్. అంతేగాక మెహెరాజాద్ స్థలం మధ్య నుండి కాని లేదా ఆ స్థలం ప్రక్క నుండి కాని పింపలగావ్ గ్రామానికి వెళ్ళేందుకు మార్గం నిర్మించుకోవడానికి దారి ఇవ్వాలని వారి డిమాండ్. నిజానికి మెహెరాజాద్ ఆస్తి మొత్తం 1944 సం॥లో మెహెర్‌బాబా సూచన మేరకు కొనబడింది. దానికి వెళ్ళే మార్గం కూడా స్వంత ఖర్చు మీద నిర్మించబడింది. ఆ దారికి ఇటు అటు ఉన్న పొలాలకు సంబంధించిన రైతులకు మాత్రమే ఆ దారి వెంట వెళ్ళేందుకు హక్కు కలిగి ఉన్నట్లు కొనుగోలు పత్రంలో (Purchase Deed) స్పష్టంగా సూచించబడింది. మిగిలిన వారికి కాదు. దురదృష్టవశాత్తు చట్టం కూడా యీ నాటకం చూస్తూ ఊరుకుంటోంది.

మెహెరాజాద్‌కు ఉన్న న్యాయబద్ధమైన హక్కుతోపాటు, ప్రపంచం నలుమూలల నుండి వచ్చే మెహెర్‌బాబా ప్రేమికులంతా కూడా మెహెరాజాద్ చేరుకునేందుకు యీ మార్గాన్నే వినియోగించడం జరుగుతోంది. మెహెర్‌బాబా కూడా యీ మార్గంలో లెక్కలేనన్ని సార్లు నడిచి వెళ్ళేవారు. ఈ మార్గంలోనే కారులో కూడా వెళ్ళి వస్తూండేవారు. అలా ఆయన పాదస్పర్శతో ఆ మార్గమంతా పునీతమైంది. మెహెర్‌బాబా అభ్యర్ధన మేరకు ఈ మార్గం ఇరుప్రక్కలా మండలివారు నాటిన చెట్లు ప్రేమికులను ఆహ్వానిస్తాయి. అందువలన యీ రోడ్డు ప్రజా రహదారిగా మార్చినట్లయితే, దారికి ఇటు అటు నాటబడిన చెట్లన్నీ తొలగించబడతాయి. అంతేగాక ఆ పవిత్రత, ఆశ్రమ వాతావరణం కనుమరుగై పోయే ప్రమాదం ఉంది.

ఈ మెహెరాజాద్ ఆశ్రమానికి చేరే మార్గానికి సమాంతరంగా ఉత్తరంవైపున మరొక రహదారిని నిర్మించమని ట్రస్ట్‌వారు చాలాసార్లు చెప్పారు. అలా నిర్మించినట్లయితే మెహెరాజాద్ పవిత్రతను కాపాడుకోవడంతోపాటు పింపలగావ్ గ్రామానికి చేరుకునేందుకు ఒక మంచి రహదారి కూడా ఏర్పడుతుంది.

దానికొరకు మెహెరాజాద్ భవితను ప్రభావితం చేయగల ఇండియాలోని అధికారులందరికి 'ఈ మెయిల్' ద్వారాను, ఉత్తరాల ద్వారాను తెలుపవలసిందిగా కోరుతున్నాను. మాకు తెలిసినంతవరకు, ఈ విధంగా మీరు పంపించే Emails, మీరు వ్రాసే ఉత్తరాలే మెహెరాజాద్ సంరక్షణకు ప్రధాన పాత్ర వహిస్తాయి. ప్రపంచం నలుమూలల నుండి వేలమంది బాబా ప్రేమికుల ప్రధాన యాత్రాస్థలమైన మెహెరాజాద్ యొక్క పవిత్రతను, దానికి చేరే ఆహ్లాదకరమైన మార్గమును ప్రభుత్వం గుర్తించడం ప్రస్తుత పరిస్థితులలో ఎంతో ఆవశ్యకమైన విషయం. ఈ విషయానికి సంబంధించిన అధికారుల పేర్లు, వారి కార్యాలయాల అడ్రస్సులు ఈ క్రింద యివ్వబడ్డాయి. ఈ అధికారులకు

మెహెర్‌బాబా ప్రేమికులందరూ ప్రతి ఒక్కరూ విడివిడిగా ఉత్తరం వ్రాయడమే ప్రయోజనకరంగా ఉంటుంది. అయితే, మీ బృందంలో ఎక్కువమంది ఇలా Emails నుగాని, ఉత్తరాలనుగాని వ్రాయలేకపోయినప్పుడు మాత్రం ఈ దిగువ పేర్కొనబడిన విషయాలను సమీకరిస్తూ ఒక అభ్యర్థనను తయారుచేసి, దాని మీద అందరిచేత సంతకంగాని, వేలిముద్రగాని వేసి ఆ చిరునామాలకు పంపవచ్చు.

మీ మీ ఉత్తరాలలో యీ క్రింద పేర్కొన్న విషయాలన్నిటినీ సూచిస్తూ మీ స్వంత మాటలనుపయోగించి వ్రాసినపుడు, అన్ని ఉత్తరాలు ఒకేలా ఉండవు. ఆ విధంగా పంపితే మరింత ఎక్కువ ప్రభావితంగా ఉంటుందని మా ఉద్దేశ్యం:

– 1944 సం॥ నుండి 1969 జనవరి 31న మెహెర్‌బాబా దేహత్యాగం చేసేవరకు మెహెరాజాద్‌లో నివసించారు. ఆ ప్రదేశానికి చేరుకునే ఆహ్లాదకరమైన స్వంత రహదారి, అక్కడే ఉన్న 'థక్తి టెంబి' అనే ఏకాంతవాసపు కొండ – ఇవన్నీ ప్రపంచవ్యాప్తంగా ఉన్న బాబా ప్రేమికులకు పవిత్రమైన యాత్రా స్థలాలు.

1. మెహెరాజాద్ చేరే దారి, దాని చుట్టూ ఉన్న వృక్ష సంపద మెహెర్‌బాబా స్పర్శతో పునీతమయ్యాయి. 1944 సం॥లో ఆ ఆస్తిని కొనుగోలు సమయం నుండి బాబా కాలి నడకన, కారులోను ఆ ప్రదేశమంతా అనేకసార్లు నడయాడి ఉన్నారు.

2. దారికి ఇరుప్రక్కల ఉన్న భూమికి సంబంధించిన రైతులకు మాత్రమే ఆ రహదారిని వాడుకునే విధంగా విక్రయ పత్రంలో (Sale Deed) పొందుపరచబడింది. అయితే, కాలక్రమేణా ఇప్పుడు ఆ రహదారికి ఇరుప్రక్కలా నివసిస్తున్నవారే కాకుండా ఇతరులు కూడా దానిని ఆ ప్రాంతంలోని గ్రామాలకు చేరుకునేందుకు మెహెరాజాద్ దారిని వాడుతున్నారు.

3. మెహెరాజాద్‌కి చేర్చే ఆ ఆహ్లాదకరమైన మార్గంలో నడుచుకుంటూ వెళ్ళడమనేది మెహెర్‌బాబా ప్రేమికులందరు చేపట్టే యాత్రలో అంతర్గతమైన అంశంగా ఉంటుంది.

4. మెహెరాజాద్‌ను, దానితోపాటు ఆ రహదారిని కూడా విశ్వవ్యాప్తమైన యాత్రా స్థలంగా (worldwide piligrimage) రాష్ట్ర ప్రభుత్వం గుర్తించింది.

5. మెహెరాజాద్ రహదారికి ఉత్తరం వైపున దానికి సమాంతరంగా మరొక రహదారిని సొంత ఖర్చుతో నిర్మించి యిస్తామని ట్రస్టువారు అనేకసార్లు తెలియజేసారు. దాని వలన అక్కడి వారు సులభంగా చుట్టుప్రక్కల గ్రామాలకు వెళ్ళేందుకు వీలవుతుంది. గ్రామ పటంలో (Village Map) ఈ రహదారి 'నల్ పాటి'గా గుర్తించబడింది. మొదట ఆ దారిలో పింపల్‌గావ్ చెరువు నుండి అహమ్మద్‌నగర్‌కి వెళ్ళే నీటి గొట్టాలుండేవి. ఈ నల్‌పాల్ కొరకు అహమ్మద్‌నగర్ మునిసిపాలిటీ వారు ఆ స్థలాన్ని సేకరించి ఉన్నారు. ఆ నీటిగొట్టాలపై ఒక మట్టి రోడ్డును (unpaved road) కూడా నిర్మించి ఉన్నారు. కానీ, మున్సిపాలిటీవారు పింపలగావ్ చెరువు నుండి నీటి సరఫరాను నిలిపివేసిన తరువాత గత కొన్ని దశాబ్దాలుగా ఈ బాట నిరుపయోగంగా మిగిలిపోయింది. అంతేకాక దానిలో కొంతభాగం రైతులు ఆక్రమించుకున్నారు కూడా. ఇప్పుడు అందులో కొంతభాగమే మిగిలి ఉంది.

6. అనధికారిక ఆక్రమణలను తొలగించితే, ఈ నల్‌పాటి బాటను ఒక మంచి రహదారిగా మార్చుకోవచ్చు. (ఆక్రమించుకున్న రైతులకు నష్టపరిహారం కూడా అవసరమైతే ట్రస్టువారే ఇస్తామని కూడా ప్రతిపాదన చేసారు.) అయితే, మంచి రహదారిగా చేయాలంటే రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు మరియు సంబంధిత విభాగాల నుండి తగిన అనుమతులు అవసరం. ఆ రహదారి నిర్మాణానికి మరియు రైతులకు చెల్లించవలసిన నష్టపరిహారానికి ఆర్థిక సహాయం అందించగలమని అవతార్ మెహెర్‌బాబా ట్రస్ట్‌వారు ముందుకొచ్చారు.

7. ఈ ఆలోచన వలన మెహెరాజాద్‌కు చేరే మార్గం యొక్క పవిత్రతను కాపాడినట్లవుతుంది. అదే విధంగా ఆ మార్గంలో ఉన్న రైతులకు మరియు ఆ చుట్టు ప్రక్కల నివసించే వారికి పింపల్‌గావ్ వెళ్ళడానికి దారి ఏర్పడుతుంది. ఆ గ్రామానికి వెళ్ళడానికి మెహెరాజాద్ ప్రాంగణం లోపలి నుండిగాని లేదా దాని ప్రక్కనుండిగాని దారి ఏర్పాటుచేయాలని గత రెండు సంవత్సరాలుగా కొంతమంది గందరగోళం సృష్టిస్తున్నారు. అలా జరిగితే, ఎడతెరపి లేకుండా వెళ్ళే అనేక వాహనాల రొదకు, విపరీత శబ్ద కాలుష్యానికి మెహెరాజాద్ పవిత్రత, ప్రశాంతతకు భంగం వాటిల్లే ప్రమాదముంటుంది. 'నల్‌పాటి' మార్గ పునరుద్ధరణ వలన స్థానిక ప్రజలందరూ ప్రయోజనం పొందుడమేగాక, మెహెరాజాద్‌ను ఎంతో పవిత్రంగా ప్రేమగా భావించే మెహెర్‌బాబా ప్రేమికులకు ఉపశమనం కలుగుతుంది.

ఈ ఉత్తరానికి వెంటనే మీరు స్పందిస్తారని వాంఛిస్తున్నాము. అవతార్ మెహెర్‌బాబా ప్రేమికలోకానికంతటికి ఇది చాలా అత్యవసరమైన విషయం. పరిస్థితి విషమించడం వలన వెంటనే, అనగా ఈ వారంలోనే, మీరందరూ ఈ విషయంలో పాల్గొనాలని కోరుతున్నాము. అధికారులందరికి ఎంత ఎక్కువ సంఖ్యలో అభ్యర్థనలు చేరితే అంత ఉపయోగకరంగా ఉంటుంది. కాబట్టి, ప్రతి ఒక్కరూ విడివిడిగా తమ విన్నపాన్ని పంపితే సంఖ్య పెద్దగా ఉండటం సాధ్యమవుతుంది. ఇలా ఐకమత్యంతో చేస్తే, మన అభ్యర్థనలు వారి చెవికెక్కుతాయని మా ఆలోచన.

మన ప్రియతముని స్వగృహమైన మెహెరాజాద్ పరిరక్షణకు మీ వంతు బాధ్యత నిర్వర్తించగలరని ఆశిస్తున్నాము.

**అవతార్ మెహెర్‌బాబాకి జై**

Email addresses and postal addresses of the Agencies you need to send our letters:

1. **Prime Minister of India:**

   Honourable Prime Minister Shri Narendra Modi

   7 Race Course Road, New Delhi 110001. India.

   Office Fax: 91-11-23019545/91-11-23016857

   Email: narendramodi1234@gmail.com

2. **Home Minister of India:**

   Honourable Shri Rajanath Singh

   Bharatiya Janta Party (BJP)

   11, Ashok Road, New Delhi 110001. India.

   Email: 17akbarroad@gmail.com

3. **Ministry of Road Transport Highways & Shipping:**

   Honourable Shri Nitin Gadkari

   2, Motilal Nehru Place,

   In front of Lal Bahadur Shastri Smarak,

   Akbar Road, New Delhi 110001. India.

   Fax: 011-23062022 Email: nitin.gadkari@nic.in

4. **Chief Minister of Maharashtra:**

   Honourable Shri Devendra Fadnavis

   6th floor, Main Building, Dr. Madam Cama Road,

   Mantralaya, Mumbai 400032. India.

   Email: chiefminister@maharashtra.gov.in Fax: 022-22029214

5. **Governor of Maharashtra:**

   Honourable Shri C. Vidyasagar Rao

   Raj Bhavan, Malabar Hill, Mumbai 400035 (M.S.) India.

   Email: rajbhavan@maharashtra.gov.in Fax: +91-22-23670878

6. **District Collector Ahmednagar:**

   Honourable Shri Abhay Mahajan, District Collectors Office,

   Ahmednagar 414001 (M.S.) India.

   Email: collector.ahmednagar@maharashtra.gov.in

7. **Joint Charity Commissioner, Pune:**

   Honourable Shri Shivaji Kachare

   Office of the Joint Charity Commissioner Pune Region

   45/2D, Dhole Patil Road, Opposite Axis Bank,

   Pune 411001 (M.S.) India.

8. **Send a Copy to AMBPPCT Trust email at:**

   mzadappeal@gmail.com